




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 27 మే 2025

పేజీలు 8


## అన్నీ రహదారులు

# కడప వైపు





మంత్రి ఫరూక్


మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డి


- నేడు కడప గడపకు టీడీపీ ముఖ్య నేతల పయనం
- మహానాడుకు ఉరకలేస్తున్న తెలుగు తమ్ముళ్లు
- ఇప్పటికే కడపలో జిల్లా మంత్రులు
- విజయవంతమైన సన్నాహక సమావేశాలు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో అధికార మార్పిడి తరువాత జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు వెళ్లేందుకు అన్ని రహదారులు కడప వైపు చూస్తున్నాయి. వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి సొంత జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహానాడును టీడీపీ నిర్వహిస్తోంది. నేటి నుంచి మూడు రోజుల పాటు మహానాడుకు కడప జిల్లా కేంద్రం వేదిక కాబోతుంది. మహానాడుకు వెళ్లేందుకు తెలుగు తమ్ముళ్ళు ఉరకలేస్తున్నారు. మంగళవారం కడప గడపకు వెళ్లేందుకు టీడీపీ జిల్లా ముఖ్య నేతలు పయనమవుతున్నారు. ఇప్పటికే నంద్యాల జిల్లాకు చెందిన మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డిలుమూడు రోజులుగా కడపలోనే ఉన్నారు. బీసీ జనార్ధన్‌రెడ్డికి మహానాడు భోజనాల కమిటీ కన్వీనర్‌గా, మంత్రి ఫరూక్‌కు మీడియా కన్వీనర్‌గా బాధ్యతలను అప్పగించారు. నంద్యాల జిల్లాలోని నియోజకవర్గాల్లో మహానాడు సన్నాహక సమావేశాలు విజయవంతం అయ్యాయి. టీడీపీ అధిష్టానం ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడిని నియమించిన విషయం పాఠకులకు విధితమే. ప్రతి నియోజకవర్గంలో మినీ మహానాడును నిర్వహించారు. జిల్లా మహానాడును జిల్లా కేంద్రంలో నిర్వహించారు. టీడీపీ క్లస్టర్లు, ఇంచార్జీలు, కన్వీనర్‌లతో చివరి సన్నహక సమావేశాన్ని ఆయా

మిగతా 2లో

# ముసిరేసిన ఆకాశం

- జిల్లా పై తుఫాన్ ప్రభావం
- మరో ఐదు రోజులు ఇదే పరిస్థితి
- పూర్తిగా చల్లబడ్డ వాతావరణం



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావం కారణంగా రెండు రోజులుగా ఆకాశం ముసురేసింది. సోమవారం ఉదయం నుండి సాయంకాలం వరకు తుంపర్ల వర్షం కురిసింది. ఈదురు గాలులు వీచాయి. మరో ఐదు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలి పింది.ఇంకా వేసవి కాలం మిగిలే ఉండగా, ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది. భానుడు భగ్గున మండాల్సిన సమయంలో వరుణుడి ప్రవేశించ డంతో వాతావరణం లో భిన్నమైన పరిస్థితి నెలకొంది. నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తే వాతావరణంలో మరిన్ని మార్పులు చోటు చేసుకుంటాయని భావిస్తున్నారు.మరో రెండురోజుల్లో రాష్ట్రం లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించ బోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉమ్మడి జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. మామిడి, అరటి, అక్క డక్కడ వరి పంటకు కూడా తీరని నష్టం వాటిల్లిం ది. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటున్న తరుణం లో మరో వైపు కరోనా వ్యాప్తి వార్తలు ఆందోళన పుట్టిస్తున్నాయి. రాష్ట్రంలోనూ కరోనా కేసులు మళ్లీ రికార్డు అవుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. వాతావరణంలో మార్పుల నేపథ్యంలో డయోరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. అలాగే జ్వరాలు, ఒళ్లు నొప్పులు, గొంతు నొప్పి లాంటివి ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరమని ప్రజలు గుర్తించాలని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

మిగతా 2లో

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న బెస్తమాదులు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామానికి చెందిన రైతు బెస్త జయమాదులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని కృష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున తెలిపారు.రైతు ఈ నెల 25న రాత్రి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోనలేక మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. రైతుకు 5 ఎకరాల

మిగతా 2లో

### దరఖాస్తులను నిర్ణీత గడువులోగా

# పరిష్కరించండి

- ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోగ సమస్యలను పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయనా

మిగతా 2లో


వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

### టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలంటే

# హత్యలు,అత్యాచారాలు

- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుంది..
- ప్రగతి తిరోగమణం వైపు నడుస్తుంది..


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్పలత, కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, మద్యం ఏరులై పారుతున్నదని, ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి హత్యలు, అత్యాచారాలు, అక్రమకేసులు, దౌర్జన్యాలు, అసత్యాలు మోసాలు అనే పథకాలు అమలు చేస్తున్నదని వైయస్సార్‌సీపీ పార్లమెంటరీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు దుయ్యబట్టారు. సోమవారం

మిగతా 2లో

# కార్యకర్తలకు అండగా టీడీపీ పార్టీ

- టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి
- 24 మందికి తెదేపా జీవితకాలం సభ్యత్వ కార్డులు అందజేత


శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారితో తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు. సోమవారం తెదేపా జీవిత కాలం సభ్యత్వం(లక్ష రూపాయలు) తీసుకున్న 24 మంది నాయకులకు సోమవారం తిక్కారెడ్డి శాశ్వత సభ్యత్వ కార్డులను అందచేశారు. ఈ అంశంపై టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్, కెవి సుబ్బారెడ్డిలతో కలిసి తెదేపా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాశ్వత సభ్యత్వం తీసుకున్న నాయకులను సత్కరించి వారికి కార్డులను అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శాశ్వత సభ్యత్వ రుసుము పార్టీ అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు ఏర్పాటు చేసిన

మిగతా 2లో

# దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

(మొదటి పేజి తరువాయి)

ఆడిటోరియం నందు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనం తరం ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని, బియాండ్ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లాయని, సంబం ధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. అలాగే ఏడి, సర్వేకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జెసిని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని చూడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కృష్ణగిరిలో 1, కర్నూలు అర్బన్‌లో 2, మండల సర్వేయర్‌లో 1, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద 1, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్‌లో 2, ఎమ్మిగ నూరులో 1, సాంఘీక సంక్షేమ శాఖ లాగిన్‌లో 1, జియం పరిశ్రమ ల శాఖ వద్ద ఒక అర్జీని వారం రోజుల నుండి చూడకుండ ఉన్నాయ న్నారు. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండ ఉంటే వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరిం చాలన్నారు. జెసి బి నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్‌లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదిక లను గుర్తించాలని జెసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పొల్గొన్న అధికారులు

# ముసురేసిన ఆకాశం

(మొదటి పేజి తరువాయి)



కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాషా

**భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండండి : కలెక్టర్ :** వాతావరణ శాఖ సూచనల మేరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించబోతున్న తరుణంలో రాగల నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష తెలిపారు. అధికా రులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలి యజేస్తూ నష్టం వాటిల్లకుండా చూడాలని ఆయన సూచించారు. హోర్డింగ్స్, చె ట్ల కింద వర్షం సమయంలో రక్షణ కోసం నిలబడవద్దని కలెక్టర్ ప్రజలకు తెలిపారు.

# అన్నీ రహదారులు కడప వైపు

(మొదటి పేజి తరువాయి)

నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు నిర్వహించారు. మహానాడును మహా సంబరంగా నిర్వహించేందుకు టీడీపీ అధిష్టానం సర్వం సిద్ధం చేసింది. మూడు రోజుల మహానాడులో మొదటి రోజు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన 23 వేల మంది ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. రెండవ రోజు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా సాధించిన విజయాలపై చర్చించనున్నారు. మూడవ రోజు 5 లక్షల మంది కార్యకర్తలు, ప్రజలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ మార్క్ మహానాడుగా టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. మహానాడును చారిత్రాత్మకంగా నిర్వహించాలన్న లక్ష్యంతో తెలుగు తమ్ముళ్ళు సమయత్తం అవుతున్నారు. మహానాడు అంశాలను ప్రజలకు చేరవేసేందుకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. మహానాడు కోసం ఆహ్వాన కమిటీ మొదలుకొని ప్రతి విభాగానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి అందులో కన్వీనర్లను, కోకన్వీనర్లను సభ్యులుగా నియమించారు. రాయలసీమ జిల్లాల్లో ఒకటైన కడప జిల్లాకు వెళ్లేందుకు నంద్యాల నుంచే వెళ్ళాల్సి ఉంటుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి మహానాడుకు నంద్యాల మీదుగా వెళ్ళనున్నారు. మహానాడు కోసం విస్తృతమైన ఏర్పాట్లును చేశారు. నంద్యాల నుంచి వాహనాలు వేల సంఖ్యలో వెళ్ళనున్నడంతో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లును చేసింది. చాగలమర్రి సమీపంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రధానంగా ముఖ్య నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ప్రతినిధులు సభా వేదికకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుంది. నంద్యాల నుంచి కడప వెళ్ళే వరకు ఆయా ప్రాంతాలలో మండల టీడీపీ ముఖ్య నాయకులు స్వాగత బ్యానర్లను ఏర్పాటు చేశారు.

# టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలంటే హత్యలు, అత్యాచారాలు..

(మొదటి పేజి తరువాయి)

పట్టణంలోని వైయస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా పరిధిలోని 7 నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో మాజీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కల్పలతరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి మోసం చేసి అధికారాన్ని చేపట్టారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలంటే హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులు, దౌర్జన్యాలు, అసత్యాలు మోసాలు అని వీటిని కూటమి ప్రభుత్వం నేడు అమలు చేస్తున్నదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రగతి వైపు దృష్టి సారించకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతున్నదని, ప్రతిచోట బెల్టు షాపులు ఏర్పాటు వల్ల మహిళలు ధైర్యంగా బయటతిరిగే పరిస్థితి లేదన్నారు. ఇటీవల 4సంవత్సరాల చిన్నారిపై మద్యం సేవించిన యువకుడు దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన ఎంతో కలచివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించాలని సూచించారు. ఇంటింటికి రేషన్ పంపిణీ చేస్తుంటే నేడు టీడీపీ ప్రభుత్వం ఇంటి వద్దకే మద్యాన్ని అందించే ఏర్పాట్లను చేస్తుందని ఎద్దేవా చేశారు. వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థను రద్దు చేయడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వంలో బియ్యం మాఫియాను అరికట్టాలని మద్యం ఏరులై పారుతున్నదని బెల్ట్ షాపులు అరికట్టాలని కోరారు. ఎక్కడ చూసినా బార్లను తలపించే విధంగా బ్రాందీషాపులు ఉన్నాయని, తద్వారా అత్యాచారాలు, హత్యలు, దౌర్జన్యాలు పేట్రేగిఓతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత సాధించిన ప్రగతి ఏదైనా ఉందంటే నాలుగు బ్రాందీషాపులు బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం మాత్రమే అన్నారు. గ్రీన్‌కో కంపెనీకి భూములను ఇచ్చిన వారికి నష్టపరిహారం చెల్లించే క్రమంలో రైతులు బెదిరించి అడ్వాన్స్ చెక్కులను తీసుకుని కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని అన్నారు. ఈవిషయంపై కమ్యూనిస్టులు ఎందుకు నోరుమెదపడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రగతి తిరోగమణం వైపు నడుస్తున్నదని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేయాలని హితవు పలికారు. వైయస్సార్ పార్టీ బలోపేతానికి, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి భవిష్యత్తులో వైయస్సార్ పార్టీ మరోసారి అధికారంలోకి తీసుకుని రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చక్రపాణిరెడ్డి, శిల్పా రవి, కాటసాని రామిరెడ్డి, గంగుల బ్రిజేంద్రారెడ్డి, డాక్టర్ సుధీర్, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

(మొదటి పేజి తరువాయి)

పొలంతో పాటు కౌలుకు తీసుకొని కొంత భూమిని సాగు చేస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. వ్యవసాయంలో సాగు చేయడానికి దాదాపుగా రూ.10లక్షల అప్పులు చేశారన్నారు.చేసిన అప్పులు తీరే మార్గం కానరాక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు.మృతుని భార్య బెస్త జయమ్మ ఫిరత్యదు మేరకు..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పెర్కొన్నారు.

# కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ

(మొదటి పేజి తరువాయి)

పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధికి చేరుతుందన్నారు. ఈ పార్టీ సంక్షేమ నిధి నుండి పార్టీ కార్యకర్తలను ఆపత్కాల సమయంలో ఆదుకోవడం, వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా అనుకోని సంఘటనలలో ప్రమాదవశాత్తు మృతిచెందితే పార్టీ కుటుంబాల వారికి వారి పిల్లల భవిష్యత్తును సద్వినియోగ ఏరచడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా కర్యకర్తల కోసం ఇంతగా చొరవ తీసుకోలేదని తెలిపారు. జిల్లాలో 24మంది శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారంద రిని అభినందించారు. అలాగే ఈ నెల 27,28,29వ తేదీ ల్లో కడపలో జరుగనున్న మహానాడుకు జిల్లా నుండి అత్య ధిక సంఖ్యలో హాజరు కావాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

**కడపలో మహానాడు జరుపుతుంటే వైసిపి నేతలకు ఉలికెందుకు :- తిక్కారెడ్డి :** తెదేపా ఆవిర్భావం నాటి నుండి తెదేపా వ్యవస్థాపకులు, మాజీ సిఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు (మే 28)న జన్మదినం పురస్కరించుకుని పార్టీ వార్షిక కార్యచరణ ప్రణాళికను తయారు చేసుకుని మే 27,28,29వ తేదీల్లో తెదేపా మహానాడు వేడుకను రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు. ఈ ఏడాది మహానాడు వేడుకలను కడపలో నిర్వహించుకోవడం జరుగుతుందని అయితే కొంతమంది వైసిపి నాయకులు మహానాడు వేడుకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడాన్ని తిక్కారెడ్డి తప్పుబట్టారు. కడప జిల్లా కూడా ఏపిలోనే ఉందనే విషయాన్ని వైసిపి వారు గుర్తుంచుకోవాలన్నారు. తెదేపా కడప జిల్లాలో విజయాన్ని సాధించినందున ఆ ప్రాంతానికి సంబంధించిన తెదేపా నాయకులు, కార్యకర్తల అభిష్టం మేరకు కడప జిల్లాలో కడప మహానాడు జరుగుతుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ జేమ్స్, చంద్రశేఖర్, పి హనుమంతరావు చౌదరి, ఎల్‌వి ప్రసాద్, మందా అఖిల్, పేరపోగు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు

# పసుపు దండు తరలిరావాలి

టిడిపి నాయకులు ఎల్‌ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్



ఎల్‌ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:**

తెలుగోడి సత్తాను నలుదిశలా చాటిచెప్పి, తెలుగోడి దమ్మును చాటి, బడుగు, బలహీనవర్గాలు సైతం రాజకీయాలలోకి రావాలని, రాజకీయాలు ఏ ఒక్కరు అతీతులు కారని, రాజకీయాలలో మార్పు రావాలని, బడుగు ప్రజలకు అగ్రపీఠం కల్పించడానికి మహానేత, దివంగనేత నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్‌ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సంబందించి ఈనెల 27, 28, 29వ తేదిలలో అత్యంత వైభవంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని వెల్దుర్తి మండలం నుండి పసుపుదండు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగే మహానాడు కార్యక్రమం జరుపుకోవడం సంతోషించతగ్గ విషయమన్నారు. మహానడు కార్యక్రమానికి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు హజరై, మహా మేధావులు పార్టీ గురించి, పార్టీ ప్రయోజనాల గురించి, ప్రభుత్వ పథకాల గురించి, పార్టీ ఆవిర్భావం తదితర కార్యక్రమాల అంశాలపై జరుగుతున్నటువంటి మహానాడుకు తరలిరావాలన్నారు. మహానాడు కార్యక్రమాన్ని మన రాయలసీమలో ఏర్పాటు చేయడం గర్వించతగ్గ విషయమన్నారు. కావున వెల్దుర్తి మండలం నుండి పసుపు దండు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

# దేశ సమగ్ర పరిరక్షణకై సమైఖ్యాత ర్యాలీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

మతసామరస్యం కాపాడాలని దేశ సమగ్రత పరిరక్షణకై సమైఖ్యత యాత్ర వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికవాదుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు నుంచి గాంధీచౌక్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ గత నెల 22న ఉగ్రదాడి తరువాత దేశంలో ప్రజలందరూ ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతు తెలిపారని అన్నారు. ఈ సందర్భంలో సింధూర్ చేపట్టి రెండు రోజులు గడువక ముందే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన మాటలతో భారతీయ ప్రజలందరిని తీవ్ర నిరాశకు గురి చేశారని అన్నారు. ఈ యుద్ధంలో ఎంత నష్టం వాటిల్లిందో, ఎంత మంది సైనికులు మృతి చెందారో వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# నిర్దేశిత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

## – నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు


ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి అర్జీదారుల మెప్పు పొందే విధంగా అధికారులు పని చేయాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను అడిగి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం


మృతదేహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం అధైర్యపడొద్దని టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో టీడీపీ కార్యకర్త బావిగడ్డ రవి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సోదరులు రఘునాథ్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఇందులో నాయకులు రాగన్న, గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

# విద్యార్థుల దాహం తీర్చిన ఎమ్మెల్యే

## – ఎమ్మెల్యే ఆధ్వర్యంలో త్రాగునీటి సమస్య పరిష్కారం


గురుకుల పాఠశాలలో బోరు వేస్తున్న దృశ్యం

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బాలురు గురుకుల పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పరిష్కరించారు. గురుకుల పాఠశాలలో నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రిన్సిపల్ రామాంజనేయులు నాయక్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్‌కు సమస్యను విన్నవించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు తీవ్రమైన నీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యేకు ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలను అందించాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రైతులకు 90శాతం సబ్సిడీతో విత్తనాలను ప్రభుత్వం అందించాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖరీఫ్‌సీజన్‌లో రైతులందరికి నాణ్యమైన విత్తనాలను 90శాతం సబ్సిడీతో అందించాలన్నారు. వ్యవసాయ అధికారులు కల్తీ విత్తనాలను అరికట్టి వాటిపై అవగాహన కార్యక్రమాలు రైతులను చైతన్య పర్చాలన్నారు. రైతులకు అన్ని రకాల ఎరువుల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దహుల్తి బ్రహ్మయ్య, మండిగిరి రామాంజనేయులు, పందికోన రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డోన్ నేషనల్ హైవే రోడ్డు సమీపంలో గల మానస దాబా వద్ద కారు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి.హైదరాబాద్ నుండి జమ్మలమడుగు వైపు వెళ్తున్న కారు వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఢీకొనడంతో అక్కడికక్కడే తీవ్రగాయాలై మృతిచెందాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న తాలుక పోలీసులు కారును, కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి ఆచూకీ, అడ్రస్ తెలియరాలేదని పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే తాలుక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రాష్ట్రం పై పగబట్టిన వైసిపి నాయకులు

## – రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వైసిపి నాయకు లు ఆంధ్ర రాష్ట్రంపై పగబట్టారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత నిరుపేద సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ధరూర్ జేమ్స్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వైఎస్ జగన్ 33వేల ఎకరాల్లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్వాగతిస్తున్నానం టూ, రాజధానిని తరలించబోమని నిండు శాసనసభలో చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చారన్నారు. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండ చేసి అభివృద్ధిని అడ్డుకున్నాడన్నారు. రాష్ట్ర రాజధా నిగా అమరావతి నిర్మాణం పూర్త యితే సిఎం చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని దీంతో వైసిపి నాయకులు అమరావతిపైన తప్పుడు ప్రచారం చేస్తూ రాజధానిని అడ్డుకో వాలని చూస్తున్నారన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియో గం చేసిన వైఎస్ జగన్, ఆ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి


మృతి చెందిన నరసింహుడు

**వెలుగోడు, మేజర్ న్యూస్ :** మండలంలోని బోయరేవుల గ్రామానికి చెందిన చాబోలు నరసింహుడు (70) అనే వృద్ధుడు బోయరేవుల బస్‌స్టాప్ వద్ద రోడ్డుకు ఎడమ వైపు నడుచుకుంటూ వస్తుండగా ఏపీ21ఏఎల్ 7677 అనే కారు ఢీకొంది. డ్రైవర్ రాజేంద్ర అతివేగంగా వాహనాన్ని నడుపుతూ వచ్చి వెనుక వైపు నుంచి ఢీకొనగా తలకు బలమైన రక్తగాయాలు కాగా అంబులెన్స్‌లో వెలుగోడు పిహెచ్‌సికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వెలుగోడు ఏఎస్సై ఎస్‌హెచ్ హుస్సేన్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులకు విత్తనాలు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలి


వినతిపత్రం అందచేస్తున్న రైతు సంఘం నాయకులు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్‌లో రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, జిల్లా నాయకులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆలోచించి రైతులకు అవసరమైన విత్తనాలు అందులో నాణ్యమైన విత్తనాలు 50శాతం సబ్సిడీతో ఇచ్చి ఆదుకోవాలన్నారు. అలాగే నకిలీ విత్తనాలను అరికట్టాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ నకిలీ విత్తనాలు రాకుండ చర్యలు తీసుకోవాలని అలాగే ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ వారిని ఆదేశించినట్లు తెలిపారు.

# 15 లీటర్ల నాటుసారా పట్టివేత


స్వాధీనం చేసుకున్న నాటుసారాను చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బంగారుపేటలో ఎక్సైజ్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించి 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో బంగారుపేటకు చెందిన నీలి షికారి మాధవి అనే మహిళ వద్ద 15లీటర్ల నాటుసారా కలిగి ఉన్నందున నాటుసారాను స్వాధీనం చేసుకుని మహిళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె చంద్రహాస్ తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ బాబు, కానిస్టేబుళ్లు సుదర్శన్ రాజు, మధు, రామలింగయ్య, ఈరన్న, చంద్రపాల్, లక్ష్మి, సువర్ణమ్మలు పాల్గొన్నారు.

# రేపు ఉద్యం వర్క్‌షాప్


**కర్నూలు, మేజర్‌న్యూస్ :** చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) నడుపుతున్న పారిశ్రామికవేత్తలకు బుధవారం వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. తమ కార్యాలయ ఆవరణలో ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నామని, ఎంఎస్ఎంఇ ఉద్యం కింద నమోదు కాని చిన్నతరహా పరిశ్రమల యజమానులు ఈ వర్క్‌షాప్‌కు హాజరైతే ఉచితంగా ఉద్యం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని, దీన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# నేడు యోగాంధ్ర ర్యాలీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** యోగాసాదన, అవగాహనా మాసోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం 7 గంటలకు అవుట్‌డోర్ స్టేడియం నుండి కొండారెడ్డిబురుజు వరకు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించను న్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు ర్యాలీలో పాల్గొననున్నారు.

# సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు

## – ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ నుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం విజయవాడలోని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీ ఫుడ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విజయకుమార్ యాదవ్‌ను డైరెక్టర్ విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా నరహరి విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్‌కు అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా కృషి చేస్తానని రాష్ట్రం నుంచి సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తనకు అవకాశం కల్పించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కెజిబివి పాఠశాలలో సీట్లు భర్తీ

## ప్రిన్సిపాల్ డి.షాకీరాబేగం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి కెజిబివి పాఠశాలయందు 6వ తరగతికి సంబంధించి 40 సీట్లు రాష్ట్ర కార్యాలయం విజయవాడ ద్వారా భర్తీ అయ్యాయని ప్రిన్సిపాల్ డి.షాకీరాబేగం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 40 సీట్లకు గాను 29 మొదటి ఫేజ్ ద్వారా భర్తీ అయ్యాయని, మిగిలిన 11 సీట్లను కూడా రాష్ట్ర కార్యాలయ విజయవాడ ద్వారానే జరుగుతాయన్నారు. కెజిబివిలో అడ్మిషన్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే విజయవాడ కేంద్రంలో జరుగుతాయని, రాజకీయ నాయకుల చేత ఒత్తిడి తీసుకురావద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

సూర్య



# ఎడతెరపి లేకుండా.. భారీ వర్షాలు

ఆర్టీసీ బస్టాండ్‌లో చేరిన వర్షపు





ఇళ్లల్లోకి చేరిన వరద నీరు



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** అల్ప పీడనం కారణంగా కోవెలకుంట్లలో సోమవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ వర్షం ఎడతెరిపి లేకుండా కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కోవెలకుంట్లలోని అమ్మవారి శాల వీధి, సొంత పేట, సీఐ ఆఫీసు ఏరియాలలో రోడ్లపై వర్షపు నీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండాకాలం కావడంతో అకాల వర్షం ప్రజలకు చల్లదనాన్ని ఇచ్చింది. పలు డ్రైనేజీలు పొంగి రోడ్లపై ప్రవహించాయి. దీంతో రైతులకు ఈ ఏడాది ఈ వర్షంతో ముందే ఖరీఫ్ ప్రారంభం కానున్నాయి. రైతులు విత్తనాల కోసం ముందే సిద్ధపడుతున్నారు.

**జలమయమైన కోవెలకుంట్ల బస్టాండ్ :** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షంతో కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్ తగ్గులో ఉండటం వల్ల వర్షపు నీరు అంతా బస్టాండ్‌లోకి చేరింది. అవుట్ గేట్, ఇన్ గేట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉండటంతో పాటు బస్టాండ్ ఆవరణంలో కూడా వర్షపు నీరు నిలిచిఉండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిన్నపాటి వర్షానికే బస్టాండ్ ఆవరణం అంతా జలమయమవుతున్నా ఆర్టీసీ అధికారులు తాత్కాలిక పనులు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారని ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఏకధాటిగా కురిసిన భారీ వర్షం**

**రోడ్లన్నీ బురదమయం.. రోడ్లపైనే వర్షపు నీరు నిల్వ..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు పెద్దకడుబూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రోడ్లన్నీ బురదమయంగా మారాయి. దీంతో ప్రజలు రోడ్ల పైకి రావాలన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకుండా రోడ్లపై వర్షపు నీరు నిలిచి పోయాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరు నుండి అదోని మధ్య గల ఆర్. అండ్. బి. రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వర్షపునీరు గుంతల్లో నిలిచిపోవడంతో వాహనాలు గుంతల్లో ఇర్కోని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు భయపడి పోతున్నారు. అలాగే అనేక గ్రామాల్లో వర్షం నీరు మురుగు కాలువలోకి చేరి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెల్పుతున్నారు. అలాగే కంభళదిన్నే టు ఎమ్మిగనూరు మధ్య గల ఆర్ అండ్ బి రోడ్డు కూడా ఇదే పరిస్థితి నెలకొందని వాహన దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖాధికారులు రోడ్లపై పడిన గుంతలు పూడ్చి వర్షపునీరు నిల్వ లేకుండా చూడాలని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**– ఇళ్లల్లోకి చేరిన వరద నీరు – ఇబ్బందుల్లో లోతట్టు ప్రాంత ప్రజలు**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో ఎడతెరపి లేకుండా ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలోని కొన్ని గ్రామాల్లో లోతట్టు ప్రాం తాలు జలమయమయ్యాయి. గాజులపల్లె గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు గ్రామాల్లో మురుగు కాలువలు పొంగి పొర్లుతూ ప్రజా జీవనానికి ఇబ్బందు లు కల్గించాయి. ఎండా కాలంలో మంచి ఎండలు కాయాల్సిన సమయంలో వర్షాలు కురుస్తుండ టంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందినా రైతులకు కొన్ని పంటలు చేతికొస్తున్న సమయంలో ఈ వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మామిడి, బొప్పాయి, చీని కాయలు ఈ వర్షాల దెబ్బకు తెగుళ్లు, పురుగులు సోకే ప్రమాదం ఉందని రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతన్న వాపోతున్నాడు. ఒకవైపు కొం దరు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరో వైపు కొందరు రైతులు దుక్కులు దున్ని పొలాన్ని పంటలకు సిద్ధం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రకృతి వింత వైపరీత్యాలతో ప్రజలు, రైతులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు. మహానంది మండలంలో కురుస్తు న్న వర్షానికి కొంత నష్టం కొంత లాభం కలుగుతోంది.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### – సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. హోళగుంద మండల కేంద్రానికి చెందిన మారెమ్మ సంబంధించి నా భర్త మూకప్ప 2023వ సంవత్సరంలో మృతి చెందారని, నాకు ఇప్పటి వరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, విచారణ చేసి వితంతువు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఆదోని మండలం విజయనగర్ కాలనీకి చెందిన మత్స్యకారులు మా యొక్క కాలనీ సమీపంలో 6.88 ఎకరాల విస్తీర్ణంలో నీటి కుంటలు కలవు. సదరు నీటి కుంటల యందు చేపల పెంపకం కొరకు అనుమతి మంజూరు చేయాలని కాలనీకి చెందిన ప్రకాష్, శేఖర్, హుసేని, వీరేష్‌లు అర్జీ సమర్పించారు. ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, వర్షాకాలం సమయంలో ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన తిమ్మప్ప అర్జీ సమర్పించారు. అనంతరం ఆదోని మండలంకు చెందిన ఈరన్నకు సర్వే నెం.185నందు 0.51శెంట్ల భూమి ఉన్నది. ఆన్‌లైన్ నందు తప్పుగా చూపిస్తుంది. విచారణ చేసి నా భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారిణి వసుంధ ర, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ చేతన్‌ప్రి యా, డిఎల్‌డిఓ రమణరెడ్డి, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఉప తహశీల్దారు వలి బాష, గుండాల నాయక్, వలి బాష, తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతం

### – సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు



రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసిన వైద్య బృందంతో సూపరింటెండెంట్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రెండు అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతమైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సర్జరీ విభాగంలో 15ఏళ్ల ఎలిషా రాణి వాంతుల్లో రక్తస్రావం వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిందని ఆమెకు పరీక్షలు చేయగా అన్న వాహిక వేరిసెస్‌తో కూడిన పోర్టల్ హైపర్ టెన్షన్‌గా నిర్ధారణ అయ్యిందన్నారు. హిమోగ్లోబిన్ 6గ్రాములు, ప్లేట్లెట్ కౌంట్ 60,000గా ఉండడంతో ఎండోస్కోపిక్ బ్యాండ్ లిగేషన్ చేశామన్నారు. అనంతరం శస్త్ర చికిత్స పరిశీలనలో స్ప్లినోరీనల్ షంట్ శస్త్ర చికిత్స నిర్వహించగా ప్లేట్లెట్ కౌంట్ 5లక్షలకు పెరిగిందన్నారు. శస్త్రచికిత్స అనంతరం లక్షణాలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. మరొక రోగి 29 ఏళ్ల పర్విన్ గర్భాశయ రక్తస్రావంతో ఆసుపత్రికి వచ్చిందని ఇది పోర్టల్ హైపర్‌టెన్షన్‌కు అరుదైన ప్రదర్శన, ఎండోస్కోపీలో ఈమెకు కూడా అన్నవాహిక వేరిసెస్ గుర్తించి బ్యాండ్ లిగేషన్ అనంతరం శస్త్ర చికిత్స పరిశీలనలో పెద్ద పరిమాణంలో కొల్లాటెరల్స్ మరియు పోర్టల్ క్యావెర్నోమా గుర్తించినట్లు తెలిపారు. స్ప్లికెక్టమీ నుంచి నిర్వహించబడగా స్ప్లీన్ బరువు 1.5కిలోలుగా నమోదైందని ప్రాథమికంగా 50వేలుగా ఉన్న ప్లేట్లెట్ కౌంట్ ఆపరేషన్ అనంతరం 4లక్షలకు పెరిగిందన్నారు. శాస్త్ర చికిత్స అనంతరం కాలం ప్రశాంతంగా సాగిందన్నారు. ఈ శస్త్ర చికిత్సలను డాక్టర్ రామకృష్ణ నాయక్ నిర్వహించగా వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర సబీరా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మన్సూర్ బాషా, డాక్టర్ ప్రణీత్ పీజీలు కూడా శస్త్ర చికిత్స బృందంలో భాగమయ్యారని తెలిపారు. అనస్తీషియా విభాగాన్ని ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ నేతృత్వం వహించగా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీ ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రఘు ప్రవీణ్, డాక్టర్ సంధ్యాలు కీలకపాత్ర పోషించారన్నారు. వీరందరిని సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ హరిచరణ్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు అభినందించారు.

## ఆబ్కారీ శాఖ అధికారుల మర్మమేమిటో ?

**దేవనకొండ మేజర్ న్యూస్ :** సోమవారం సూర్య తెలుగుదిన పత్రికలో దేవనకొండ లోని మద్యం షాపుపై మందు "బాబులిలా..ముందుకు సాగేదెలా.."అనే కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. అయితే ఆబ్కారీ శాఖ అధికారులు ఎట్టకేలకు స్పందించి సోమవారం సాయంత్రం మద్యం షాపును అక్కడ పరిస్థితులను పరిశీలించారు.అధికారులు ఉన్నంత సేపు కూడా అక్కడ మందు బాబులు ప్రధాన రహదారిలోనే తమ వాహనాలను నిలిపి ప్రయాణికుల రాక పోకలకు ఇబ్బందులు తలెత్తేలా ఉన్న పరిస్థితులను గమనించారు.అనంతరం అధికారులు షాపులోకి వెళ్లి షాపు యజమానులతో సంప్రదింపులు జరిపి వెళ్లారు.ఈ విషయాన్ని గమనించిన పలువురు అధికారులు మర్మమేమిటోనని చర్చించుకుంటున్నారు.మరికొందరు అధికారులు మామూళ్లకు వచ్చి ఉంటారని ఎవరు ఏ ఇబ్బందులకు గురైనా సరే వారికి వ్యక్తిగత ఆదాయమే చూసుకుంటారని విమర్శిస్తున్నారు.మరి పలువురు అనుకున్నట్టుగా అధికారులు చర్యలు చూసీ చూడనట్టు వదిలేస్తారా లేక మద్యం షాపును మరో ప్రాంతానికి తరలిస్తారా వేచి చూడాలి.




పరిశీలించడానికి వచ్చిన అధికారులు

## ప్రజా ఫిర్యాదుల పై అలసత్వం వద్దు

**– కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న అడిషనల్ ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులపై అలసత్వం ప్రదర్శించవద్దని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించినఫిర్యాదులన్నింటిపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంగ్ పాటిల్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో డిఎస్పీ బాబు ప్రసాద్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. భాదితుల ఫిర్యాదులలో కొన్ని హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్‌కు చెందిన శిరీష, భాను రాథోడ్‌లు రూ. 3లక్షలు తీసుకుని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్‌కు చెందిన జమున ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం లేదా రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ. 6లక్షలు తీసుకుని మోసం చేశాడని ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వలేదని కర్నూలు బాలాజీ నగర్‌కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కర్నూలు డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి




క్రీడాకారులతో ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. సోమవారం 28వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో ఫరూక్ యువసేన సభ్యులు స్థానిక ఎస్పీజి గ్రౌండ్‌లో ఎస్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించడం జరిగింది. ఎన్ఎండి ఫిరోజ్ క్రీడాకారులను పరిచయం చేసుకుని బౌలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, మధు, సాయి, ప్రవీణ్, 15వ వార్డు ఇన్‌చార్జి ఎబినేజర్, మున్నా, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర పై ప్రత్యేక దృష్టి పెట్టండి : కలెక్టర్

**– సచివాలయాల ద్వారా యోగ పట్ల ఉత్సాహం కల్పించండి**




కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** యోగాసనాల ద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని యోగాంధ్రపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిర్ధేశించిన అంశాలపై పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం యోగాంధ్రపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రభుత్వం నిర్ధేశించిన అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి యోగాపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరిని యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది వారి కుటుంబ సభ్యులు నమోదు కావాలని సంబంధి త అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాముల య్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశి ంచారు. జిల్లాస్థాయిలో ఇప్పటి వరకు మాస్టర్ శిక్షకులు 130 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరి ద్వారా మండ లంలో 200మందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**జూన్ 5న బనగానపల్లెలో జాబ్‌మేళా :** ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టర్‌లో జరిగిన కార్యక్రమంలో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కోసం యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలన్నా. జిల్లాలో ఇప్పటి వరకు 3 జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తద్వారా ఎంతోమంది యువత ఉపాధి పొందడం జరిగిందన్నారు. జూన్ నెల 5వ తేదీన బనగానపల్లి నియోజకవర్గంలో కెజిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి :** ముందస్తు నైరుతి రుతు పవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈదురుగాలులు,ఉరుముగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఐగాట్ కర్మయోగి యాప్‌లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నార. ఈమిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు.

## యోగా శిక్షణ కార్యక్రమాలు

**ఎంపిడిఓ ఎంహెచ్.సుహాసినమ్మ**



మాట్లాడుతున్న ఎంపిడిఓ ఎంహెచ్.సుహాసినమ్మ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఈనెల 27వ తేది నుండి వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలకు ఒకేసారి యోగాంధ్ర కార్యక్రమానికి సంబందించిన యోగా శిక్షణ కార్యక్రమాలను వెల్దుర్తిలో జరగనున్నాయని ఎంపిడిఓ ఎంహెచ్.సుహాసినమ్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎంహెచ్.సుహాసినమ్మ మాట్లాడుతూ మండంలోని 18 గ్రామ సచివాలయాలకు సంబందించి రిజిస్ట్రేషన్ జరిగిన తొమ్మిది మంది మొత్తం 162 మందికి ఒకేసారి వెల్దుర్తిలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసు, డిజిటల్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎం, విఓఏ (బుక్‌కీపర్), ఎన్ఆర్ఈజిఏ ఫీల్డ్ అసిస్టెంట్, ఎన్ఆర్ఈజిఏ మేటి, అంగన్‌వాడి వర్కర్లు వీరందర్నీ ఒక సచివాలయానికి 9మంది చొప్పున ట్రైనర్స్‌గా రిజిస్ట్రేషన్ చేయాలని, ట్రైనర్‌గా గుర్తించిన వీళ్ళందర్నీ నేడు వెల్దుర్తిలోని రామళ్ళకోట రోడ్డు ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న ఒక షెడ్ ఉందని, ఆ షెడ్డులో ఉదయం 10:00 గంటలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబందించిన లొకేషన్‌ను కూడా వారికి పంపించడం జరుగుతుందని, కావున నేడు అందరూ ఖచ్చితంగా ఈ శిక్షణ కార్యక్రమానికి హజరు కావాలన్నారు.

## మట్టి నమూనాల సేకరణ

**– ఏఓ ప్రసాద్ రావు**



**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ ప్రసాద్ రావు మాట్లాడుతూ 613 మట్టి నమూనాలు సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 450 మట్టి నమూనాలు సేకరించా మని అన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు పంటలు సాగు చేస్తే ఎంతో మేలు జరు గుతుందని సూచించారు. ఎంత నమోదులో ఎరు వులు వినియోగించాలి,

## సాహిత్యంలో శిక్షణ ఇచ్చిన సంస్థ శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళానిలయం



నటరాజుకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంగీత సాహిత్యంలో శిక్షణ ఇచ్చిన ఏకైక సంస్థ కర్నూలులోని శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య నిలయమని కళారత్న పత్తి ఓబులయ్య అన్నారు. ఎన్ఆర్ పేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళానిలయం సోమవారం సాయంత్రం టీజీవి కళాక్షేత్రంలో ప్రదర్శనలతో ముగిసింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వళన చేసి నటరాజ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ శేషయ్య మాట్లాడుతూ బెస్త మల్లీశ్వరి ఆమె కూతురు దేవిశ్రీలు సంగీత సాహిత్యంలో మంచి పరిచయం ఉందని కర్నూలులో ఏ కార్యక్రమంలోనైనా వీరి శిష్య బృందం పాల్గొంటున్నారన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది బాలోత్సవం నిర్వహిస్తున్నామని అందులో వీరి కృషి ఎంతో ఉందన్నారు. యాగంటి స్వరప్పా, శిక్షణాలయం నిర్వాహకులు మల్లీశ్వరి, దేవిశ్రీలు మాట్లాడుతూ గత నెలరోజుల నుండి వందమందికి పైగా విద్యార్థులకు సంగీత సాహిత్యంలో శిక్షణ ఇచ్చామన్నారు. ముగింపు కార్యక్రమం టీజీవి కళాక్షేత్రంలో వారి ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు.

## ఎట్టకేలకు తల్లి చెంతకు చేరిన చిన్నారి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆదివారం 4నెలల పసికందును వదిలేసి వెళ్లిన తల్లిని పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. సోమవారం 3వ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ఇలా వున్నాయి. స్థానిక ఆసుపత్రిలోని చిల్డ్రన్స్ వార్డులో 4 నెలల చిన్నారిని ఓ తల్లి వదిలేసి వెళ్లిన సంఘటన పాఠకులకు విధితమే. త్రీ టౌన్ ఇంచార్జ్, వన్ టౌన్ సిఐ రామయ్యానాయుడు చిన్నారి ఎవరో అన్నది తెలియకపోవడంతో ఆదివారం ఐసిడిఎస్ డిస్టిక్ చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ శారద తెలపడంతో ఆమె తన సిబ్బంది కేస్ వర్కర్లు ఉమా మహేశ్వరి, ప్రవళికలను ఆసుపత్రికి పంపి చిన్నారి పరిస్థితిని గమనించి వైద్యులతో చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై సిఐ రామయ్య నాయుడు ఆద్వర్యంలో పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయగా డోన్ మండలం కొచ్చెరువు గ్రామానికి బోయ క్రిష్ణమోహన్, బోయ దుర్గ దంపతులకు చెందిన కుమార్తెగా గుర్తించారు. చిన్నారి తల్లిదండ్రులను సిఐ ఆసుపత్రికి పిలిపించి విచారణ జరిపారు. అయితే ఇంకా చిన్నారికి చికిత్స అవసరం ఉండడంతో ఐసిడిఎస్ ఆద్వర్యంలో చిల్డ్రన్స్ వార్డులో చికిత్స అందిస్తున్నారు. చిన్నారి ఆరోగ్యం కుదుటపడ్డ తర్వాత ఐసిడిఎస్ ఆద్వర్యంలో తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత పాపను అప్పజెబుతామని ఐసిడిఎస్ అధికారి శారద, త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

## కడప గడప మహానాడును చారిత్రాత్మకంగా జరుపుకుందాం

**– 38వ వార్డు ఇంఛార్జీ తాటికొండ బుగ్గరాముడు**



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** కడప గడపలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెలలో జరిగే మహానాడును చారిత్రాత్మకంగా జరుపుకుందా మని, టీడీపీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మహానాడును కడప గడపలో ఈనెల 27, 28, 29వ తేదీలలో గతంలో ఎన్నడు జరగని విధంగా కనివిని ఎరుగని రీతిలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 27న పార్టీ ప్రతినిధుల సభలో పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు కార్యాచరణపై కేడర్‌కు దిశా నిర్దేశం చేయనున్నారని అన్నారు. 28న ప్రతినిధుల సభతో పాటు కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మాణంపై చర్చించనున్నారని అన్నారు. 29న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడప మహానాడులో పాల్గొని చారిత్రాత్మకంగా జరుపుకుందామని అన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం | 27 మే 2025

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరిస్తాం

**-మండల ఇంఛార్జీ తహశీల్దార్ పురుషోత్తమ్ముడు**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామని మండల ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు. మండలంలో సోమవారం మండల అధికారులు ఇటు తహశీల్దార్ కార్యాలయం, అటు ఎంపీడీఓ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలనుండి వినతులను స్వీకరించిన ఇంచార్జి తహశీల్దార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి భూ సంబంధమైన సమస్యలపై వినతులు వచ్చాయని వాటిని నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిన్నిస్‌బుక్‌లో ఎల్ఐసికి స్థానం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భారతీయ జీవిత బీమా సంస్థ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం పట్ల ఆళ్లగడ్డ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ బి వి ఎస్ఎల్‌శ్రీనివాసులు, సంస్థలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది, ఏజెంట్లు అందరికీ శుభాభినందనలు తెలి పారు. సోమవారం ఆళ్లగడ్డలోని ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 20 న సెంట్రల్ ఆఫీస్ పిలుపుమేరకు ఒకే రోజు సంస్థ లో పనిచేసే ఏజెంట్లు అందరూ కలిసి 5,88,107 పాలసీలను సేకరించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం ఎంత గర్వకారణంగా ఉందన్నారు. ఈ విజయా నికి కారణమైన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మళ్లీ వచ్చే బిగ్ బిలియన్ డే రోజున ఒకేరోజు పది లక్షల పాలసీల సేకరణ లక్ష్యంగా మరో మారు రికార్డును బద్దలు కొట్టాలని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ పరిపాలన అధికారులు సుబ్బారెడ్డి, మురళీధర్ మురళీధర రావు , వికాస అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.



విక్టరీ చూపిస్తున్న ఎల్ఐసి అధికార సిబ్బంది, ఏజెంట్లు

# పెద్దకడుబూరులో రోడ్డు పైనే వర్షపు నీరు నిల్వ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో ప్రధాన రహదారి కి ఇరువైపులా మరుగు కాలువలు పూడికతో నిండిపోవడంతో వర్షపు నీరు కాలువలోకి పారుదల కాకుండా రోడ్డు పైనే నిలిచి పోయాయి. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రధాన రహదారి వెంబడి ఉన్న మరుగు కాలువలను నెలకొకసారి మురుగు తొలగించి శుభ్రం చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా సంవత్సరమునకు రెండుసార్లు మాత్రమే పూడికతీత తొలగించడం జరుగుతుంది. అలా వ్యవహరిస్తుడంతో ప్రధాన రహదారికి రెండువైపులా ఉన్న మరుగు కాలువలు పూర్తిగా చెత్త తోను పూడికతోను నిండిపోవడంతో రహదారి పైనే వర్షపు నీరు నిల్వ ఉంటుంది. దీంతో ప్రజలు నిత్యం వర్షపు నీరులోనే నడుస్తూ ఉన్నారు ఇప్పటికైనా పెద్దకడబూరు గ్రామ పంచాయతీ అధికారులు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మరుగు కాలువలను క్లీన్ చేసి వర్షపు నీరు కాలువలోకి ఫ్లో అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పెద్దకడబూరు గ్రామంలోని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## గ్రంథాలయ ఉద్యమానికి ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు


కార్యక్రమంలో మాట్లాడుతున్న సభ్యులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మరో గ్రంథాలయ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉధృతం చేయడంలో ప్రతి ఒక్కరం కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి బలిజ శ్రీరాములు, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు, వైద్యం రామానాయుడులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మంచి సాహిత్య పుస్తకాలు, ఎందరో మహానుభావుల జీవిత కథలు, విజ్ఞాన, సైన్స్ పుస్తకాలు ఎందరో పిల్లలు చదవాలని ఆశిస్తున్నారని, కానీ వారికి పుస్తకాలు అందుబాటులో లేకపోవడతో వెనుకపడుతున్నామన్నారు. రాష్ట్రంలో వేలాది వసతి గృహాలలో రైతులు, రైతుకూలీల పిల్లలు చదువుతున్నారని, అక్కడ వారు పుస్తకాలు చదవడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారని, కాని అక్కడ మంచి పుస్తకాలతో గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా పూర్వపు విద్యార్థుల సంఘాలు, మేధావివర్గాలు, పారిశ్రామికవేత్తలు వసతి గృహాలలో బాల, బాలికలకు వారికి ఉపయోగపడే మంచి పుస్తకాలు ఉన్న గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని కోరారు. అలాగే వెల్దుర్తి బాలికల వసతిగృహంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థినీలు ఎంతో ఉపయోగించుకుంటున్నారని, వారికి కొత్త పుస్తకాలను అడుగుతున్నారని, వారికి నూతన పుస్తకాలు అందించడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని సూచించారు. కావున రచయిత, సామాజికవేత్త, ఉపాధ్యాయుడు వంటి ఎంతో మేధావులు రచయితల ఆధ్వర్యంలో జరుగుతున్న మరో గ్రంథాలయ ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# కడపలో జరిగే మహానాడు సభను విజయవంతం చేయండి

**మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్**



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని వెల్దుర్తి మండల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక వెల్దుర్తి టిడిపి కార్యాలయం నందు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27, 28, 29వ తేదిలలో జరిగే మహానాడు సభను విజయవంతం చేయాలన్నారు. మొదటి, రెండవ రోజు దాదాపు 23వేల మంది ప్రజాప్రతినిధులతో సమావేశం ఉంటుందని తెలిపారు. చివరి మూడవ రోజు కడపలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి మొదటిసారిగా కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు, దివంగతనేత నందమూరి తారకరామారావు అభిమానులు వెల్దుర్తి మండలం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయంతం చేయాలని ఆయన కోరారు.

# ఆత్మకూరు సుదర్శనం శెట్టి సేవా దృక్పథం స్ఫూర్తిదాయకం

**నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు లక్ష రూపాయల విరాళం**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్తఆత్మకూరు సుదర్శనం శెట్టి తన మనవడి వివాహ సందర్భంగా ఆత్మకూరు సుదర్శనం శెట్టి, రుక్మిణమ్మ దంపతుల మనవడు మిథున్ శ్రీ వాత్సవ్, సింధూష ల వివాహం సందర్భంగా సేవా కార్యక్రమాల కోసం లక్ష రూపాయల చెక్కు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్‌లకునూతనదంపతులచేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970లో ప్రారంభించినప్పుడు సభ్యుడిగా చేరిన ఆత్మకూరు సుదర్శనం శెట్టి 55 సంవత్సరాలుగా లయన్స్ సేవా సంస్థలో సభ్యునిగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలకు సహకారం అందించారని, తన మనవడి వివాహ సందర్భంగా చూపిన సేవా దృక్పథం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ తరపున ఆత్మకూర్ సుదర్శనం శెట్టిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి సతీమణి రుక్మిణి, కుటుంబ సభ్యులు చంద్రమోహన్,నిర్మల,రవి కుమార్, మాధవి, రజత్ భార్గవ, ప్రతీక్ష ,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, ఆడిటర్ వంక దారి గోపాల కృష్ణ మూర్తి, రవి ప్రకాష్, శ్రీకాంత్, కసెట్టి వేణుమాధవ్ ,చంద్రమోహన్,బాబురావు, సోమేశుల నాగరాజు, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయండి

**– ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి**


మాట్లాడుతున్న తులసి రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కడపలో మూడు రోజుల పాటు టీడీపీ నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 27,28,29 తేదీల్లో మహానాడు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 27న మహానాడును ప్రారంభిస్తారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, సలహాలు సూచనలు, వివిధ అంశాల నివేదికలపై తీర్మాణాలు చేయడం జరుగుతుందన్నారు. ఆది నుంచి వస్తున్న సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఏడాది ప్రజల వినతులు స్వీకరిస్తూ ప్రజలు మెచ్చే పాలన, అభివృద్ధి, రాష్ట్ర వ్యాప్తంగా అమలయ్యే విధానాలను తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. చివరి రోజు 29న భారీ సంఖ్యలో దాదాపు 5 లక్షల మంది టీడీపీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు హాజరవుతారని అన్నారు. మహానాడుకు హాజరయ్యే వారు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మహానాడును విజయవంతం చేయాలని కోరారు.

# శెట్టివీడు గ్రామ సర్పంచుకు పతివియోగం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన ఎర్రోల్ల పెద్ద ఓబులేష్ కుమారుడు, ఎర్రోళ్ల పుల్లయ్య(50) మృతి చెందాడు. పుల్లయ్య భార్య లక్ష్మీదేవి శెట్టి వీడు పంచాయతీ సర్పంచ్. పుల్లయ్య గత కొన్ని రోజులుగా పచ్చ కామెర్లు, శ్వాసకోసవ్యాధితో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ ఆదివారం చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. నంద్యాల పుల్లయ్య గవర్నమెంట్ కాలేజీలో అటెండర్‌గా పనిచేస్తూన్నాడు ఈయన మృతి పట్ల నంద్యాల గవర్నమెంట్ కాలేజ్, అధ్యాపకులు, సిబ్బంది ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, ఆ పార్టీ నాయకులు గణేష్ రెడ్డి, మనోహర్ రెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు నివాళులర్పించారు.



# మహానాడుకు వేలాదిగా తరలి వెళుదాం..

**– వెంకట రమణ నాయక్**

**అవుకుమేజర్,న్యూస్‌:**

గత ఐదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తల త్యాగాల వల్లే నేడు పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. నాడు 2019లో వైసీపీ అరాచకంతో పాలన ప్రారంభిస్తే, నేడు మనం అభివృద్ధి సంక్షేమంతో పాలన ప్రారంభించాం. కడపలో ఈ నెల 29న మహానాడు బహిరంగ సభ సందర్భంగా 27,28 తేదీలలో భాగముగా 27వ తేదీ బూత ఇంచార్జిలతో సమావేశం, 28న అధ్యక్షులు వారి ఎన్నిక మరియు మంత్రులు పలు నాయకులతో తీర్మానాల సారాంశం 29న మహానాడు కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గం నుంచి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వర్యులు శ్రీ బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాల్సిందిగా కోరుతున్నానని టీడీపీ ఎస్టీసెల్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రమణా నాయక్ మరియు గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అరున్ నాయక్ వారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కడప మహానాడుకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు

# నంద్యాల డివిజన్లో ఏపిఎస్పిడిఎల్‌కు రూ.30 కోట్ల రెవెన్యూ

**నంద్యాల డివిజన్ ఈఈ జి.శ్రీనివాసులురెడ్డి వెల్లడి..**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నంద్యాల డివిజన్ పరిధిలోని ఆళ్ళగడ్డ, కోవెలకుంట్ల, నంద్యాల అర్బన్, రూరల్ సబ్డివిజన్లలో ఏపిఎస్ పిడిసిఎల్‌కు ప్రతి నెల రూ.30.00 ఎల్, సుమారు రూ.28.00ల రెవెన్యూవస్తుందని నంద్యాల డివిజన్ ఈఈ (ఆపరేషన్స్) జి. శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. ఆయన సోమవారం చాగలమర్రిలోని విద్యుత్తు సబ్స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యుత్తు సరఫరా, విద్యుత్తు బిల్లుల వసూలు తదితర అంశాలపై ఇంచార్జి ఏఈ రమణ య్యతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నంద్యాల డివిజన్ పరిధిలోని కోవెలకుంట్ల సబ్డివిజన్లో రూ.5.15 కోట్లు. నంద్యాల సబ్డివిజన్లోని రూరల్లో రూ.5.92, అర్బన్లో రూ.12.65కోట్లు. ఆళ్లగడ్డ సబ్డివిజన్లో రూ.6.00కోట్ల ఎల్టి డిమాండ్ ఉందని, సుమారు రూ.28.00 కోట్ల రూపాయల విద్యుత్తు బిల్లులు వసూలవుతున్నాయన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు నంద్యాల డివిజనల్లో ఇప్పటి వరకుఎస్సి,ఎస్టిలకు సంబంధించి సుమారు 16,658 దరఖాస్తులను, ఓసిలకు సంబంధించి 2,397 మంది సోలార్ యూనిట్ల కోసం దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేయ్యడం జరిగిందన్నారు. ఈ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం 181 మంది డీలర్లకు అనుమతించిందని, వారిని దరఖాస్తు దారులు గుర్తించి వారి నుండి యూనిట్లను గోలు చేసుకోవచ్చన్నారు.3 కిలో వాట్ల కెపాసిటి గల సోలార్ యూనిట్కు ప్రభుత్వం రూ.78,000లు సబ్సిడిమంజూరుఅవుతుందని ఈఈ జి.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. విద్యుత్తు వినియోగదారులు తమ గృహ అవసరాలకు మించి, సోలార్‌విద్యుత్తును ఉత్పత్తి చేస్తే మిగిలిన విద్యుత్తు ఉత్పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఆళ్లగడ్డ సబ్డివిజన్ పరిధిలో 87,613 క్యాటగిరి-1 వినియోగదారులు ఉన్నారని, వారికి మాత్రమే సూర్యఘర్ పథకం వర్తిస్తుందన్నారు. వినియోగదారులు తమ ఇంటిపై రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని,అలాంటి అవకాశం లేని వినియోగదారులు ఇంటి సమీపంలోనే స్థలాన్ని చూపిస్తే అక్కడే సోలార్ ప్యానల్స్ను ఏర్పాటు చేస్తారన్నారు.సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసుకోవడం వలన వినియోగదారులు జీవితకాలంపాటు ఉచితంగా వినియోగించుకోనేందుకుఅవకాశం ఉంటుంద న్నారు. ఈ సూర్యఘర్ పథకానికి ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, విరివిగా యూనిట్ల ఏర్పాటుకు అధికారులు కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు బిల్లులను సకా లంలో చెల్లించి ఏపిఎస్ఏడిసిఎల్ సంస్థకు సహకరించాలని ఆయన కోరారు. చాగలమర్రి మండలానికి ఆయా గ్రామాలకు చెందిన రైతులకు వారి దరఖాస్తుల సీనియారిటి ప్రకారం వ్యవసాయ బోరు మోటార్లకు సంబంధించి 10 ట్రాన్స్‌ఫార్మర్లుమంజూరుఅయ్యా యన్నారు. వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించామని. సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా ట్రాన్స్ ఫార్మర్. విద్యుత్తు కనెక్షన్ ఏర్పాటు చేస్తామని ఈఈ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.విద్యుత్తు ఇంచార్జి ఏఈ రమణయ్య, కాంట్రాక్టర్ వలి సిబ్బంది ఉన్నారు.

# వైసీపీ పాలనలో ఏం చేయని వాళ్ళంతా ఇప్పుడు బీవీపై విమర్శలు

- బుట్టా రేణుక ఏనాడైనా ఎమ్మిగనూరు ప్రాంతాన్ని పట్టించుకున్నారా?
- ఎమ్మెల్యే బీవీ కృషితో.. అభివృద్ధిపథంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం
- ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ఎవరు చుట్టపుచూపుగా వచ్చి వెళుతున్నారో ప్రజలు గమనించాలి
- టీడీపీ నాయకులు బందే నవాజ్


టీడీపీ నాయకులు బందే నవాజ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మిగనూరు ప్రజలకు ఏం చేయని వాళ్లంతా కలిసి.. ఇప్పుడు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు' అంటూ టీడీపీ నాయకులు బందే నవాజ్‌విమర్శించారు.వైసీపీ హయాంలోనే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేశామన్న వైసీపీ ఇంచార్జ్ బుట్టా రేణుక వ్యాఖ్యలను సోమవారం ఆయన తీవ్రంగా ఖండించారు. అసలు బుట్టా రేణుక ఏనాడైనా ఎమ్మిగనూరు ప్రజలను, నియోజకవర్గాన్ని పట్టించుకున్నారా?అని ప్రశ్నించారు. గత కాంగ్రెస్ పాలనలో గాని, వైసీపీ పాలనలో గాని ఎమ్మిగనూరు ప్రాంతాన్ని ఎవ్వరూ పట్టించుకోలేని ఆనాటి పరిస్థితుల్లో.. దివంగత మాజీమంత్రి బీవీ మోహన్ రెడ్డి ఆ తర్వాత ఆయన తనయుడు బీవీ జయనాగేశ్వరరెడ్డిలు మాత్రమే ఎమ్మిగనూరును అన్నివిధాలా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 2014లో బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పట్టణంలో వీధి వీధినా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రజలకు రెండుపూటలా త్రాగునీరు, టెక్స్ టైల్ పార్క్, ఆర్డీఎస్ ప్రాజెక్టుకు నిధులు, 30 నుంచి 50పడకలు.. 50 నుంచి వంద పడకల ఆసుపత్రి భవనానికి బీవీ రూపకల్పన చేసినట్లు నవాజ్ తెలిపారు. బుట్టా రేణుక వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. పేద ప్రజలకు అన్ని వసతులతో మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్న ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబును ఒప్పించి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే బీవీ ప్రారంభిస్తే.. దానిని కూడా వైసీపీ హయాంలోనే చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే బీవీ కృషితోనే ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి ఏం చేయని వాళ్ళంతా ఇప్పుడు రెండు నెలలకోసారి పర్యటనలకు వస్తూ ఎమ్మెల్యే బీవీపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం సరికాదన్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ఎవరు చుట్టపుచూపుగా ఎమ్మిగనూరుకు వచ్చి వెళుతున్నారో దీనిని అందరూ గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబద్ధత, చిత్తశుద్ధితో అహర్నిశలు ఎమ్మిగనూరు నియోజకవర్గం కోసం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎలా కష్టపడుతున్నారో ఆయన నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ సైనికులుగా మేము కూడా ఎమ్మిగనూరు అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తున్నామని బందే నవాజ్ స్పష్టం చేశారు.

# భారతజ్యోతి బెస్ట్ ప్రొఫెషనల్ డాక్టర్స్ అవార్డు 2025 అందుకున్న డాక్టర్ శివబాలిరెడ్డి కాటసాని

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాలకు చెందిన ఫిజియో మరియు మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ శివబాలిరెడ్డి కాటసాని, వైద్య, విద్యా, మనో వైజ్ఞానిక శాస్త్ర మరియు వ్యక్తిత్వ వికాస రంగాల్లో చేసిన కృషికి గాను ముంబయికి చెందిన అంతర్జాతీయ సంస్థ మోటివేషనల్ విషనరీ లీడింగ్ అవార్డ్స్ (ఎం.వీ.ఎల్.ఏ ) వారు జాతీయ స్థాయిలో భారతజ్యోతి బెస్ట్ ప్రొఫెషనల్ డాక్టర్స్ అవార్డు 2025 " ప్రధానం చేసారు. మే 25వ తేదీ హైదరాబాద్ లో గల హెూటల్ బెస్ట్ వెస్టన్ అశోక కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యావేత్త డాక్టర్ డి. జోసెఫ్ మరియు మోటివేషనల్ విషనరీ లీడింగ్ అవార్డ్స్ (ఎం.వీ.ఎల్.ఏ) సంస్థకు చెందిన కోఆర్డినేటర్ యస్.అమోల్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కోఆర్డినేటర్ యస్. అమోల్ మాట్లాడుతూ "గ్లోబల్ టీచర్స్ అచివర్స్ అవార్డ్స్" లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన వైద్య,విద్యా,సైకాలజీ మరియు వివిధ అంశాలలో కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి ఈ అవార్డులను ప్రధానం చెయ్యడం జరుగుతుందని,ఈ సంవత్సరంమన దేశంలో 12మంది, అమెరికా, ఇంగ్లాండ్ , కెనడా మరియు శ్రీలంక మొదలగు 16 దేశాలనుండి 26 మందిని గుర్తించి ఈ అవార్డులు ఇస్తున్నామని అన్నారు.డాక్టర్ శివబాలిరెడ్డి శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి సంబంధించి అనేక వినూత్న విధానాలతో, సమగ్ర చికిత్సా విధానాలను అందిస్తూ, ఫిజియోథెరపీ, సైకాలజీ రంగాల్లో సాంకేతిక నైపుణ్యం, పరిశోధనలకు ఈ అవార్డు రావడం గర్వించదగ్గ విషయం అని డా. రోహిణి , డాక్టర్ జగదీశ్వర రెడ్డి తెలియజేశారు.ఆరోగ్య పరిరక్షణ రంగంలో ప్రాముఖ్యమైన ఈ అవార్డు, వైద్య సేవల్లో ఉత్తమ నిబద్ధత, సేవా దృక్పథానికి గుర్తింపుగా గౌరవించబడే ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రతిభకు, సేవాభావానికి గౌరవం లభించిందనీ, ఇది కేవలం వ్యక్తిగత గౌరవమే కాక, ఫిజియోథెరపీ మరియు సైకాలజీ వైద్యరంగానికి గుర్తింపు తీసుకురావడంలో కీలకంగా నిలిచిందని డా. శివ బాలి రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.డాక్టర్ శివబాలిరెడ్డి కి ఈ పురస్కారం అందిన సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ అధ్యక్షుడు డా.లక్ష్మణ్,చరణ్,ఫిజియో వైద్యులు, శిష్యులు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# ముగిసిన పది సప్లమెంటరీ పరీక్షలు

**-చివరి పరీక్ష సోషల్ కు 29మంది డుమ్మా..**


**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పదవతరగతి సప్లమెంటరీ పరీక్షలు నేటితోముగిసాయి.అందులో భాగంగా మండలంలో రెండు సెంటర్లల్లో నిర్వహించిన పది సప్లమెంటరీ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన సోషల్ పరీక్ష కు మండల వ్యాప్తంగా 125మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సిఉండగా 94మంది పరీక్షకు హాజరై 29మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయారని పరీక్ష నిర్వాహకులు వెంకటరమణయ్య,ధనుంజయ్ గౌడ్ తెలిపారు.

## కాల భైరవ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న కందుకూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ కాల భైరవ స్వామి ఆలయంలో సోమవారం నుండి కుంభాభిషేక మహెూత్సవాలు జరుగుతు న్నాయి. అందులో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోమవారం కాలభైరవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆలయంలో కొలువైన శ్రీ కాలభైరవస్వామిని, శ్రీ కాళికామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులు ఆమెను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాధవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగాంధ్రా మాసంను జయప్రదం చేయండి-ఎంపీడీఓ రాణెమ్మ


మండల ఎంపీడీఓ రాణెమ్మ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జున్21న11 అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురష్కరించుకొని దేశమంతా యోగాంధ్రా మాసం కార్యక్రమంను ఏర్పాటు జయప్రదం చేయాలనీ ఆదేశించింది. అందులో భాగంగా జిల్లా అధికారులు ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేసేవిధంగా కార్యాచరణ రూపొందించాలని మండల ఆదికారులను ఆదేశించిన నేపథ్యంలో మండల అధికారులు ఆవిధంగా చర్యలు చెప్పటారు. మండలంలో ప్రత్యేకంగా13మంది పిరమిడ్ మాస్టర్లకు శిక్షణ ఇప్పించారు. వీరిద్వారా మండల స్థాయి, గ్రామస్థాయి సచివాలయలలో ఈనెల21నుండి జూన్ 21వరకు యోగ తరగతులు నిర్వహించి ప్రజలకు జీవన విధానంలో యోగాను ఒక భాగం చేసుకొనే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.యోగ శిక్షణ తరగతులకు ప్రజా ప్రతినిధులను, ప్రజలను, యువతను భాగస్వామ్యం చేసి జయప్రదం చేయాలనీ ఆవిధంగా గ్రామ సచివాలయం అధికారులు కృషి చేయాలనీ ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.

# బనగానపల్లెలో డి.ఎస్.సి మోడల్ టెస్ట్

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** డి.ఎస్.సి 2025 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం పి.ఆర్.టి.యు బనగానపల్లె శాఖా ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు పి.ఆర్.టి.యు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కె. రామపుల్లారెడ్డి మరియు మండలాధ్యక్షుడు దస్తగిరి తెలిపారు. ఈ మోడల్ పరీక్ష జూన్ 1వ తేదీ ఆదివారంనాడు ఉదయం 10గంటలకు బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ పేరు, ఊరు, మెసేజ్ రూపంలో పంపి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ కోసం 9494591751 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## మహానాడును విజయవంతం చేద్దాం - ఎమ్మెల్యే బుడ్డా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టే మహానాడు కార్యక్రమానికి భారీగా తరలివెళ్ళి విజయ వంతం చేద్దామని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పరిశీలకులు, విజయనగరం జోన్ ఏపిఎస్ఆర్టిసి చైర్మన్ దన్ను దొర, పలువురు ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టే మహానాడుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడపలో జరిగే మహానాడుకు భారిగా తరలివచ్చి విజయవతం చేయాలని అన్నారు.

## మహానాడు సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కడప మహానాడు సభా ప్రాంగణాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సోమవారంనాడు గొట్టిపాటి రవి , ఎమ్మెల్యే ఉగ్రనరసింహా రెడ్డి, అశోక్ రెడ్డి, దామచర్ల సత్య తదితరులతో కలిసి మహానాడు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.


సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి బి.సి

